నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES



సిరిసిల్ల టౌన్: మొదటి బైపాస్ రోడ్డులో సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రమణ, చిత్రంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

## ఈ నెల 15 నుంచే ఎన్నికల శంఖారావం

# అధినేత వస్తున్నారహో..



- హుస్నాబాద్ గడ్డ నుంచే ప్రచారానికి శ్రీకారం
- మొదటి విడుత పూర్వ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నామినేషన్ల తర్వాత మిగిలిన నియోజకవర్గాలు
- విజయవంతం కోసం బీఆర్ఎస్ శ్రేణుల సన్నాహాలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థులు
- ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు

అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించి తమకు ఏ పార్టీ సాటి లేదని నిరూపించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్, అదే ఊపుతో ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టబోతున్నారు. తనకు రెండు సార్లు కలిసొచ్చిన హుస్నాబాద్ గడ్డ నుంచే మరోసారి శంఖారావం పూరించబోతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుడుతున్న ఆయన, వచ్చే నెల 7లోపు పూర్వ కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ సహా ఆరు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అధినేత సభలను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ జిల్లా శ్రేణులు ఇప్పటికే రంగంలోకి దిగాయి. సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ, భారీగా జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేస్తున్నాయి. మరోవైపు గులాబీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, ప్రతిపక్ష పార్టీలు కలవర పడుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఖరారు కాకపోవడం, సీటు కోసం పదే పదే ఢిల్లీకి వెళ్లడం, టికెట్లు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు రావడం.. వంటి అంశాలతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర అసహనంలో మునిగిపోయాయి.

- కరీంనగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణప్రతినిధి)

### సీఎం కేసీఆర్ పర్యటన షెడ్యూల్

| తేదీ | నియోజకవర్గం |
|---|---|
| అక్టోబర్ 15 | హుస్నాబాద్ |
| అక్టోబర్ 17 | సిరిసిల్ల |
| నవంబర్ 2 | ధర్మపురి |
| నవంబర్ 3 | కోరుట్ల |
| నవంబర్ 7 | మంథని, పెద్దపల్లి |

..మధ్యపేజీలో



## రామగుండంలో మళ్లీ ఎగిరేది గులాబీజెండానే

- పదేండ్లలోనే వందేండ్ల ప్రగతి
- సీఎం కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శం
- మొసలికన్నీళ్లు కార్చే పార్టీలను నమ్మద్దు
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- 42వ డివిజన్‌లో ప్రజా అంకితయాత్ర

.. 8లో



గోదావరిఖని: 42వ డివిజన్‌లో వృద్ధురాలిని పలుకరిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి



మంథని: పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

## బీఆర్ఎస్ పాలనలోనే యువతకు భవిత

.. IVలో

- సీఎం కేసీఆర్ దూరదృష్టి కలిగిన గొప్ప నేత
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- గులాబీ పార్టీలో యువకుల చేరిక

### బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఇన్‌చార్జులు వీరే

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 54 నియోజకవర్గాలకు మంత్రి కేటీఆర్ క్యాంపెయిన్ ఇన్‌చార్జులను నియమించారు. కాగా, పెద్దపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, రామగుండానికి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మంథనికి, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డిని నియమించారు.

## బీఆర్ఎస్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనేశ్వరం

- వారంటీలేని హస్తం పార్టీని నమ్మద్దు
- గ్యారెంటీ ఉన్న గులాబీ పార్టీని గెలిపించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుల చేరిక
- ఎలిగేడు మండలం లాలపల్లి, బురహన్‌మియాపేటలో ప్రచారం

.. 8లో



ఎలిగేడు: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి తిలకం దిద్దుతూ స్వాగతం పలుకుతున్న మహిళలు